వ్యాస కౌముది



**మనభారతం** **డా.వల్లూరుపల్లి శివాజీరావు**

# 144

# మహాత్మా గాంధి-51.



**గాంధీజీ హత్య తరువాత జరిగిన పరిణామాలు**

గాంధీజీ మీద Beretta పిస్టల్ తో నాథురామ్ వినాయక్ గాడ్సే కాల్చే ముందు అతను మహాత్మా ఉన్న వే దిక పైకి వెళ్ళటం ఒక వ్యక్తి చూడటం జరిగింది. ఆ వ్యక్తి ఢిల్లీలోని అమెరికన్ రాయబార కార్యాలయంలో Vice Consul గా ఉన్న Thomas Reiner, Jr. కొద్ది నిముషాల తరువాత ఆయన తనకు దగ్గరలోనే ఉన్న గాంధీజీ మీద జరిగిన కాల్పుల శబ్దాలు విన్నాడు. వెంటనే Reiner ఆ దుండగుడు నాథురామ్ నిలబడి ఉన్న చోటకు వెళ్లి అతని మెడ, భుజాలను గట్టిగా పట్టుకుని మిలిటరీ వ్యక్తులు, పోలీసులు అతనిని అదుపులోకి తీసుకునేవరకు గట్టిగా పట్టుకుని ఉన్నాడు. ఆ సమయంలో నాథురామ్ కదలకుండా నిల బడి ఉన్నాడు; తప్పించుకోవడానికి ఏమాత్రం ప్రయత్నించలేదు.

నాథురామ్ తో పాటు అతని పలువురు సహచరులను కూడా పోలీసులు అరెస్టు చేయటం జరిగింది. వీరు:

1. నారాయణ్ ఆప్టే (పూణే, మహారాష్ట్ర; ఉపాధ్యాయుడు, వార్తాపత్రిక మేనేజర్).

2. వినాయక్ దామోదర్ సావర్కర్ (బొంబాయి, రచయిత, న్యాయవాది, రాజకీయ నాయకుడు).

3. శంకర్ కిష్టయ్య (పూణే, మహారాష్ట్ర; రిక్షా పుల్లర్, గృహ కార్మికుడు)

4. దత్తాత్రయ పర్చురే (గ్వాలియర్, మధ్యప్రదేశ్; వైద్య సేవ, సంరక్షణ ప్రదాత).

5. విష్ణు కర్కరే (అహ్మద్‌నగర్, మహారాష్ట్ర; అనాథ; హోటళ్లలో ఉద్యోగాలు, ప్రయాణ బృందంలో సంగీత విద్వాంసుడు; మతపరమైన అల్లర్లకు సహాయక చర్యలలో స్వచ్ఛంద సేవకుడు).

6. మదన్‌లాల్ పహ్వా (అహ్మద్‌నగర్ శరణార్థి; మాజీ బ్రిటిష్–ఇండియన్ ఆర్మీ సైనికుడు, నిరుద్యోగి, విభజన సమయంలో పాకిస్తాన్ నుండి భారతదేశానికి వలస వచ్చిన పంజాబీ శరణార్థి).

7. గోపాల్ గాడ్సే (పూణే, మహారాష్ట్ర; నాథూరామ్ గాడ్సే సోదరుడు; స్టోర్ కీపర్, వ్యాపారి).

8. దిగంబర్ బాడ్గే (Digabar Badge).

వీరే గాక అనేక మంది అదనపు వ్యక్తులను కూడా అరెస్టు చేయటం జరిగింది.

వీరందరిమీద విచారణ 1948 మే 27 న ప్రత్యేక కోర్టులో జస్టిస్ ఆత్మచరణ్ ఎదుట ప్రారంభమై, 8 నెలలు పాటు సాగింది. ప్రాసిక్యూషన్ 149 మంది సాక్షులను పిలిచింది. చివరకు ఎనిమిదిమంది వ్య క్తులు హత్యకు కుట్ర పన్నారని, మరికొందరు పేలుడు పదార్థాల చట్టాన్ని ఉల్లంఘించినందుకు దోషులుగా నిర్ధారించబడ్డారు. వీరిలో సావర్కర్ నిర్దోషిగా విడుదలయ్యాడు. నాథూరామ్ గాడ్సే, నారాయణ్ ఆప్టే లకు ఉరిశిక్ష విధించబడింది. మిగిలిన ఆరుగురికి (నాథూరామ్ గాడ్సే సోదరుడు గోపాల్ గాడ్సే తో సహా) జీవిత ఖైదు విధించబడింది. పహ్వా, గాడ్సే, కర్కరే 1964 అక్టోబర్‌లో జైలు నుండి విడుదలయ్యారు.

నాథూరామ్ గాడ్సే, నారాయణ్ ఆప్టేలకు1949 నవంబర్ 8 న మరణశిక్ష విధించబడింది. వీరికి క్షమాభిక్ష ప్రసాదించమని గాంధీజీ ఇద్దరు కుమారులు (మణిలాల్, రామదాస్) చేసిన అభ్యర్థనలను భారత ప్రధాని జవహర్‌లాల్ నెహ్రూ, ఉప ప్రధాని వల్లభాయ్ పటేల్, గవర్నర్–జనరల్ చక్రవర్తి రాజగోపాలాచారి తిరస్కరించారు. గాడ్సే మరియు ఆప్టే 1949 నవంబర్ 15న అంబాలా జైలులో ఉరి తీయబడ్డారు.

**గాంధీజీ జీవితంలో ముఖ్య ఘట్టాలు** (సంక్షిప్త కాలక్రమం)

| **సంవత్సరం** | నెల, తేదీ, | **వివరాలు** |
|---|---|---|
| 1869 | అక్టోబర్ 2 | జననం (పోర్బందర్, గుజరాత్) |
| 1883 | మే | వివాహం; భార్య: కస్తూర్బాయి |
| 1888 | జూన్ | జ్యేష్ఠ పుత్రుడు 'హరిలాల్' జననం |

| | | |
|---|---|---|
| 1888 | సెప్టెంబర్ 29 | సౌతాంప్టన్ (ఇంగ్లాండ్) ఆగమనం |
| 1888 | నవంబర్ 6 | న్యాయ శాస్త్రం విద్య ప్రారంభం (Inner Temple, Inn of Court) |
| 1991 | మే 27 | న్యాయ శాస్త్రం పట్టా స్వీకరణ |
| 1892 | అక్టోబర్ 28 | రెండవ పుత్రుడు 'మణిలాల్' జననం |
| 1893 | మే 25 | దక్షిణ ఆఫ్రికా, నాటాల్ రాష్ట్రంలోని '**దర్బన్**' పట్టణం ఆగమనం |
| 1893 | మే 31 | దక్షిణ ఆఫ్రికాలోని Pietermartizburg రైలు స్టేషన్ లో ఆయన ప్రయాణించే మొదటి తరగతి కంపార్ట్మెంట్ నుంచి తోసివేయబడుట |
| 1894 | ఆగస్టు 22 | మూడవ పుత్రుడు 'రామదాస్' జననం |
| 1899 | అక్టోబర్ 11 | దక్షిణ ఆఫ్రికాలో Boer War సమయంలో Indian Ambulance Corp స్థాపన |
| 1900 | మే 22 | నాలుగవ పుత్రుడు 'దేవదాస్' జననం |
| 1903 | జూన్ 4 | వార్తాపత్రిక 'Indian Opinion' మొదటి సంచిక ప్రచురణ |
| 1904 | డిసెంబర్ | దర్బన్ సమీపంలో Phoenix Settlement స్థాపన; అప్పటి నుంచి భారత దేశం తిరిగి వచ్చేవరకు గాంధీజీ కుటుంబం నివాసం |
| 1908 | | గాంధీజీ బంధువు 'మగన్ లాల్ గాంధి' ప్రవేశపెట్టిన 'సదాగ్రహ' పదాన్ని 'సత్యాగ్రహ' గా సవరించటం. |
| 1908 | జనవరి 10 | దక్షిణ ఆఫ్రికాలోని Transvaal పట్టణం వదలి వెళ్లమనే ఆజ్ఞ ధిక్కరణకు 2 నెలల కారాగార శిక్ష |
| 1908 | అక్టోబర్ 14 | ప్రభుత్వం అనుమతి లేకుండా Transvaal పట్టణం ప్రవేశించినందుకు 2 నెలల కఠిన కారాగార శిక్ష |
| 1910 | జూన్ 23 | దక్షిణ ఆఫ్రికాలో Johannesburg నగరం సమీపంలో 1,100 ఎకరాల Tolstoy Farm స్థాపన |
| 1912 | అక్టోబర్ 22 | గాంధీజీ రాజకీయ గురువు గోపాలకృష్ణ గోఖలే 26 రోజుల దక్షిణ |

| | | |
|---|---|---|
| | | ఆఫ్రికా పర్య టన ప్రారంభం |
| 1913 | సెప్టెంబర్ 23 | హిందు వైవాహిక వ్యవస్థను దక్షిణ ఆఫ్రికా గుర్తించనందుకు నిరసనగా సత్యాగ్రహం చేపట్టిన కస్తూర్బాయి 3 నెలల కఠిన కారాగార శిక్ష ప్రారంభం |
| 1913 | డిశంబర్ 22 | కారాగారం నుంచి కస్తూర్బాయి గాంధి విడుదల |
| 1915 | జనవరి 9 | దక్షిణ ఆఫ్రికా నుంచి భారతదేశానికి తిరిగి రావటం |
| 1915 | ఫిబ్రవరి 17 | శాంతినికేతన్ సందర్శన, రవీంద్రనాథ ఠాగూర్ తో పరిచయం |
| 1915 | మార్చి 6 | 'గురుదేవ్' రవీంద్రనాథ ఠాగూర్ గాంధీజీని "మహాత్మా" బిరుదుతో సంభో దించటం |
| 1915 | మే 20 | అహ్మదాబాద్ సమీపంలో Kochrab అనే కుగ్రామంలో మిత్రుడు 'జీవన్ లాల్' కు చెందిన బంగళాలో '**సత్యాగ్రహ ఆశ్రమం**' స్థాపన |
| 1916 | 26 డిశంబర్ | జవహర్ లాల్ నెహ్రూతో లక్నో లో మొదటసారి సమావేశం |
| 1917 | 17 జూన్ | అహ్మదాబాద్ సమీపంలో సబర్మతి నది ఒడ్డున 'సబర్మతి ఆశ్రమం' స్థాపన |
| 1917 | 7 నవంబర్ | మహాదేవ్ దేశాయి తన కార్యదర్శిగా నియామకం |
| 1919 | 6 ఏప్రిల్ | Rowlett Act కు వ్యతిరేకంగా జాతీయ 'హర్తాళ్' |
| 1919 | 9 ఏప్రిల్ | Rowlett Act వ్యతిరేకంగా హర్తాళ్ చేసినందుకు హరియాణా లోని Palval రైలు స్టేషన్ లో అరెస్టు |
| 1919 | 13 ఏప్రిల్ | అమృతసర్ లోని 'జలియన్ వాలా బాగ్' లో నరమేధం; దానిని గర్హిస్తూ మూడు రోజుల ఉపవాసం ప్రారంభం |
| 1919 | 8 అక్టోబర్ | మొదటి Young India వార వార్తా పత్రిక ప్రారంభం |
| 1920 | 18 అక్టోబర్ | అహ్మదాబాద్ లో 'గుజరాత్ రాష్ట్రీయ విద్యాపీఠ్' (జాతీయ విశ్వవిద్యాల యం) స్థాపన. |
| 1921 | 24 డిశంబర్ | భారతీయ జాతీయ కాంగ్రెస్ (Indian National Congress) అధ్యక్షుడుగా పదవి ప్రమాణ స్వీకారం |

| | | |
|---|---|---|
| 1922 | 10 మార్చి | గాంధీజీ స్థాపించిన Young India వార్తాపత్రికలో దేశద్రోహానికి సంబంధిత వార్తలు ప్రచురించినందుకు అరెస్టు |
| 1922 | 18 మార్చి | దేశద్రోహం నేరం నెపం మీద అహ్మదాబాద్ కోర్టులో 6 సంవత్సరాలు జైలు శిక్ష |
| 1922 | 21 మార్చి | పూణే సమీపంలోని ఎరవాడ జైలుకు బదిలీ |
| 1924 | 12 జనవరి | పూణే లోని Sasoon ఆసుపత్రిలో అపెండిసైటిస్ కు శస్త్ర చికిత్స |
| 1924 | 5 ఫిబ్రవరి | ఆరోగ్య సమస్య రీత్యా జైలు నుంచి విడుదల |
| 1925 | 22 సెప్టెంబర్ | గాంధీజీ ఆధ్వర్యంలో అఖిల భారత 'Spinners' Association స్థాపన |
| 1925 | 7 నవంబర్ | ఇంగ్లండ్ నివాసి 'Madeleine Slade' 'సత్యాగ్రహ ఆశ్రమం' లో గాంధీజీ శిష్యురాలుగా చేరటం. ఆమె 'మీరాబెన్' గా పేరు మార్పు |
| 1928 | 3 ఫిబ్రవరి | సైమన్ కమిషన్ బహిష్కరించుట (Boycott of Simon Commission) |
| 1930 | 12 మార్చి | ఉప్పు సత్యాగ్రహం ప్రారంభం (గుజరాత్ లోని సబర్మతి ఆశ్రమం నుంచి 'దండి' పాద యాత్ర) |
| 1930 | 6 ఏప్రిల్ | గాంధీజీ Salt Law అతిక్రమించటం |
| 1930 | 5 మే | అరెస్టు చేయబడి, ఎరవాడ జైలుకు తరలింపు |
| 1931 | 26 జనవరి | ఎరవాడ జైలు నుంచి విడుదల |
| 1931 | 12 సెప్టెంబర్ | లండన్ లో రెండవ Round-Table సమావేశం లో భారతావని నుంచి ఏకైక ప్రతినిధి. |
| 1932 | 4 జనవరి | శాసనోల్లంఘన ఉద్యమం లేవతీసినందుకు అరెస్టు, ఎరవాడ జైలుకు తర లింపు |
| 1934 | 3 అక్టోబర్ | కాంగ్రెస్ పార్టీకి రాజీనామా |
| 1936 | 30 ఏప్రిల్ | సేవాగ్రామ్ లో (వార్ధా సమీపంలో) ఆశ్రమం స్థాపన |
| 1942 | 8 ఆగస్టు | కాంగ్రెస్ పార్టీ 'క్విట్ ఇండియా' తీర్మానం ఆమోదన; గాంధీజీ |

| | | |
|---|---|---|
| | | దేశ ప్రజలకు 'Do or Die' అనే పిలుపు ఇవ్వటం |
| 1942 | 9 ఆగస్టు | గాంధీజీ, కాంగ్రెస్ వర్కింగ్ కమిటీ సభ్యులు అరెస్టు; గాంధీజీని ఆగాఖాన్ ప్యాలెస్‌లో బంధించటం |
| 1943 | 10 ఫిబ్రవరి | గాంధీజీ 21 రోజుల నిరాహార దీక్ష ప్రారంభం |
| 1944 | 22 ఫిబ్రవరి | కస్తూర్బాయి మరణం; పూణే లోని ఆగా ఖాన్ ప్యాలెస్ లో అంత్యక్రియలు |
| 1944 | 6 మే | గాంధీజీ జైలు నుంచి షరతులు లేకుండా విడుదల |
| 1946 | 4 జూలై | వైస్రాయ్ మధ్యంతర ప్రభుత్వాన్ని ఏర్పాటు చేయటం |
| 1946 | 2 సెప్టెంబర్ | నెహ్రూ నేతృత్వంలో 12 మంది సభ్యులతో మధ్యంతర ప్రభుత్వం ఏర్పాటు |
| 1946 | 10 అక్టోబర్ | ఇప్పటి బంగ్లాదేశ్ (అప్పటి ఉమ్మడి బెంగాల్) Noakhali లో మత హింస |
| 1947 | 2 జనవరి | Noakhali లో గాంధీజీ మత సామరస్యం కోసం పాదయాత్ర (చెప్పులు లేకుండా) ప్రారంభం |
| 1947 | 31 మార్చి | నూతన వైస్రాయ్ మౌంట్ బాటన్ తో గాంధీజీ సమావేశం |
| 1947 | 2 జూన్ | కాంగ్రెస్, ముస్లిం లీగ్, సిక్కుల ప్రతినిధులు పంజాబ్ విభజన ప్రణాళికను అంగీకరించుట |
| 1947 | 15 ఆగష్టు | శాంతి నెలకొల్పటానికి కలకత్తాలో ఉపవాసం, ప్రార్థనలో గడుపుట |
| 1947 | 31 ఆగస్టు | కలకత్తాలో మత హింసకు వ్యతిరేకంగా గాంధీజీ నిరవధిక నిరాహార దీక్ష |
| 1947 | 4 సెప్టెంబర్ | కలకత్తాలో గాంధీజీ నిరాహార దీక్ష విరమణ |
| 1947 | 9 సెప్టెంబర్ | గాంధీజీ ఢిల్లీకి చేరుకోవటం |
| 1948 | 20 జనవరి | ప్రార్థనా సమావేశంలో గాంధీజీ మీద బాంబు విసిరివేయటం |
| 1948 | 30 జనవరి | గాంధీజీ మీద పిస్తోల్ తో నాథురామ్ గాడ్సే కాల్చటం; మహాత్మా మరణం |

| | | |
|---|---|---|
| 1948 | 31 జనవరి | ఢిల్లీలో యమునా నది తీరాన రాజఘాట్ లో గాంధీజీ అంత్యక్రియలు పు త్రుడు రామదాస్ నిర్వహించటం |
| 1948 | 12 ఫిబ్రవరి | మహాత్ముడి చితాభస్మాన్ని ప్రయాగ త్రివేణి సంగమం వద్ద నిమజ్జనం |

***గాంధీజీ జీవితంలో మొత్తం 2,338 రోజులు (6 సంవత్సరాల 147 రోజులు) జైలులో (దక్షిణాఫ్రికా, భారతదేశం) గడిపారు,***

## గాంధీజీ, నోబెల్ శాంతి బహుమతి

20వ శతాబ్దంలో గాంధీజీ ప్రపంచంలో అహింసకు బలమైన శక్తి, చిహ్నంగా వెలుగొందారు. ఆయన చేసి న కృషికి నోబెల్ శాంతి బహుమతికి అర్హుడయినప్పటికీ, ఆ పురస్కారానికి ఆయనను Nobel Committee ఎంపికచేయలేదు. అనేక సార్లు దానికి నామినేట్ అయినా ఆయనకు బహుకరించలేదు. ఇది భారతీ యులకు తీవ్ర అసంతృప్తిని కలిగించిన విషయం. చాలా మంది నోబెల్ బహుమతి గ్రహీతలు తమను గౌరవించకముందే గాంధీజీని గౌరవించియుండవలసిందని భావించారు. 14 వ దలైలామా (Tenzin Gyatso), ఓస్లోలో 1989లో డిసెంబర్ 10న తన శాంతి పురస్కారం అంగీకార ప్రసంగంలో "**మానవాళిలో మార్పు కోసం అహింసా మార్గం అనే ఆధునిక సంప్రదాయాన్ని స్థాపించిన మహోన్నత వ్యక్తి మహాత్మా గాంధీ.** ***ఆయన జీవితం ఒక గ్రంధాలయం ... దాని ద్వారా నాకు నేర్పిన, స్ఫూర్తిని ఇచ్చిన ఈ మహావ్యక్తికి నివాళిగా ఈ అవార్డును స్వీకరిస్తున్నాను"*** అని వివరించారు.

గాంధీజీ ఈ నోబెల్ పురస్కారానికి అయిదు సార్లు (1937,1938,1939,1947,1948) నామినేట్ అ య్యారు. ఆయన శాంతి, అహింసకు గణనీయమైన కృషి చేసినప్పటికీ, ఆయనకు ఎన్నడూ ఈ బహుమతి లభించలేదు. ఈ విషయం గురించి సంవత్సరాల తరబడి దేశ, విదేశాలలో అనేక చర్చలు, ఊహా గానాలు జరిగాయి. కాని బ్రిటన్, ఇతర పాశ్చాత్య సామ్రాజ్యదేశాలు ఈ పురస్కారానికి గాంధీజీని దూరం చేయటంలో కీలకపాత్ర పోషించాయి. ఆయనకే కాదు, ఆసియా దేశాలలో ఒక్క వ్యక్తికి కూడా ఈ పురస్కారం లభించలేదు. వలసవాద బ్రిటన్ ప్రతిఘటనను అధిగమించలేకపోయిన నోబెల్ ఫౌండేషన్, ఈ "20 వ శతాబ్దపు అత్యంత ముఖ్యమైన శాంతి వీరుడికి" అవార్డును తిరస్కరించినప్పుడు దాని విలువ కోల్పోయింది.

గాంధీజీ-ప్రేరేపిత శాంతివాదం (Pacifism) ప్రపంచవ్యాప్తంగా ఏడుగురు శాంతి నాయకులకు నోబెల్ బహుమతులు వరించాయి. వారిలో Albert Luthuli (దక్షిణ ఆఫ్రికా, 1960), Martin Luther King Jr. (USA, 1964), Lech Walesa (పోలాండ్, 1983), Desmond Tutu (దక్షిణ ఆఫ్రికా, 1984); 14వ దలైలామా (Tenzin Gyatso, 1989), ఆంగ్ సాన్ సూకీ (Aung San Suu Kyi, మయన్మార్, 1991) మరియు నెల్సన్ మండేలా Nelson Mandela (దక్షిణ ఆఫ్రికా, 1993) ముఖ్యులు; కాని మహాత్ముడు కాదు.

గాంధీజీ జీవితం గురించి తెలిసిన వారెవరైనా, ఆయన చేసిన కృషికి నోబెల్ పురస్కారం చాలా తక్కువ అని భావిస్తారు. యదార్థానికి ఆయన మానవాళికి చేసిన కృషితో పోల్చితే ఈ పురస్కారం చాలా తక్కువ. 1947, 1948లో నోబెల్ కమిటీకి సలహాదారుగా వ్యవహరించిన నార్వే చరిత్రకారుడు Jens Arup Seip గాంధీజీని దైవజ్ఞుడుగా వర్ణించి ప్రపంచంపై అపారమైన నైతిక ముద్ర వేసిన ఈ మహావ్యక్తిని "మతాల స్థాపకులతో మాత్రమే పోల్చవచ్చు" అని ప్రకటించారు.

మహాత్మా గాంధీ అనే పేరు న్యాయానికి, శాంతికి పర్యాయపదంగా మారింది. ఆయన కృషి కోట్లాది అణగారిన ప్రజలకు స్ఫూర్తిగా మారింది; మరియు ప్రపంచంలో శాంతి వెలుగును నింపింది. "మానవ జాతిని సర్వనాశనం చేయగల అణ్వాయుధాలతో ప్రపంచ శాంతికి ముప్పు వాటిల్లినప్పుడు, మహాత్మా గాంధీ చూపించిన ప్రేమ, బోధనలు, ఇతరుల హక్కులను గౌరవించటం మరింత అర్ధవంతంగా మారాయి.స్వేచ్ఛా మానవులు, మరియు స్వేచ్ఛ, న్యాయాన్ని ఇష్టపడే వారు జీవించి ఉన్నంత కాలం ఆయన ను గుర్తుంచుకుంటారు" అని ఇథియోపియా మాజీ చక్రవర్తి Halie Selassie (1892-1975) అన్నారు.

భౌతిక శాస్త్రంలో నోబెల్ అవార్డు గ్రహీత (1921), జర్మన్-అమెరికా వాస్తవ్యుడు Albert Einstein గాంధీజీ గురించి ఇలా వ్యాఖ్యానించాడు: "....ఇలాంటి వ్యక్తి భూమిపై తిరిగాడంటే రాబోయే తరాలు నమ్మవు. అయితే, మహాత్మా గాంధీ జీవితం వాస్తవం. గత 100 సంవత్సరాలుగా ప్రపంచవ్యాప్తంగా అన్ని వర్గాల ప్రజల నుండి పొందిన ఆయాచిత, హద్దులేని ప్రేమ ఆయన సంపద, ఆస్తి, బిరుదు. అధికారిక స్థానం, విద్యాపరమైన శాస్త్రీయ విజయాలు లేని పూజనీయమైన శాంతి కాముకుడికి కళంకిత-నోబెల్ అవార్డు కంటే చాలా గొప్ప బహుమతి."

అన్నింటికంటే మించి, భగవద్గీత బోధనలద్వారా గాంధీజీ ప్రభావితం అయ్యి, పరిహారం, ప్రతి

ఫలం ఆశించకుండా, నిర్లిప్తతతో న్యాయమైన విధులను కొనసాగించారు. ఏదీ భగవద్గీతకు మించిన అత్యున్నతమైన బోధనను అందించలేదని గుర్తుచేసుకోవటం అవసరం. "మానవ సేవే మాధవ సేవ" అని భగవద్గీతలో శ్రీకృష్ణుడు నుడివినట్లు మోహన్ దాస్ కరంచంద్ గాంధీ తన జీవితాన్ని మానవాళి సేవకే ధారపోశారు.



కన్యాకుమారి లోని గాంధీ మండపం




అమెరికా ప్రభుత్వం మహాత్మా గాంధీ గౌరవార్థం 1961లో విడుదలచేసిన పోస్టల్ స్టాంపులు



గాంధీజీ



చరఖాతో గాంధీజీ



ఢిల్లీలో గాంధీజీ హత్యా ప్రదేశం

--------సశేషం--------

*వచ్చే సంచికలో గాంధీజీ నుడివిన సూక్తులు గురించి తెలుసుకుందాము*

COMMENTS